# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- సీఎం కేసీఆర్ పాలనలోనే పండుగలా వ్యవసాయం
- చుట్టపు చూపుగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోగానే మళ్లీ అమెరికా వెళ్తుంది..
- ఈ ప్రాంతంపై కనీస అవగాహన లేని వారికి ఓటేస్తారా?
- పాలకుర్తిని అభివృద్ధి చేసింది నేనే
- ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


గుర్తూరులో మంత్రి దయాకర్‌రావుకు సంఘీభావం తెలుపుతున్న గీత కార్మికులు

తొర్రూరు, నవంబర్ 11 : 'పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చూసి మరోసారి ఆశీర్వదించండి.. వచ్చిరాని హామీలతో ప్రజలను ఆగం పట్టించాలని చూస్తూ ఈ ప్రాంతంపై కనీస అవగాహన లేని కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించండి.. అభివృద్ధి పక్షాన నిలబడి ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి..' అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. తొర్రూరు మండలం కంఠాయపాలెం, గుర్తూరు, ఖానాపురం, అమ్మాపురం, జీకే తండా, హచ్చుతండ, చింతలపల్లి, కొమ్మనపల్లి తండా, వెలికట్ట, భోజ్యా, పెద్దమంగ్యా, టీక్యా తండాల్లో శనివారం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామాల్లో రోడ్డు షోలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దయాకర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది నేనే. నియోజకవర్గంలో రోడ్లు, మురుగు నీటి కాల్వలు, అంతర్గత రోడ్లు, నిర్మించడమే గాక దేవాదుల, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా చెరువులను నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశామని చెప్పారు. పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటు, డివిజన్ కేంద్రం, మున్సిపాలిటీ, కాలేజీలు, వైద్యశాలలు ఏర్పాటు చేశామన్నారు. ఇంటింటికీ నల్లాల ద్వారా మంచినీళ్లు, దళితులకు దళితబంధు, ఎస్టీలకు రిజర్వేషన్ల పెంపు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అభివృద్ధిని చూసి మళ్లీ తనకే ఓటు వేయాలని, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. మరోవైపు ప్రచార సందర్భంలో ఉత్సాహంగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, కోలాటాలతో ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలికారు.

**ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా సేవలు...**

మహిళా సాధికారతను సాధించే దిశగా మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి వీలుగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు శిక్షణతోపాటు జాబ్‌మేళా, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించినట్లు వివరించారు. కరోనా సందర్భంగా ప్రజల మధ్య ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఆనందయ్య మందు తెచ్చి ప్రజలకు ఉచితంగా అందించి, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని ఆయన వివరించారు.

**ఇవ్వాళ ఇక్కడ.. రేపు ఎక్కడో తెలియని వాళ్లకు ఓటు వేద్దామా?!**

ఇవాళ ఇక్కడ.. రేపు ఎక్కడో తెలియని వాళ్లకు ఓటు వేద్దామా.. మిమ్మల్ని నిరంతరం పట్టించుకుంటూ మీ వెంటే ఉంటూ కష్టసుఖాలు పంచుకుంటున్న నా లాంటి వాడికి ఓటు వేస్తారా ప్రజలు తేల్చుకోవాలని ఎర్రబెల్లి చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చెప్పుకునే వారికి ఈ ప్రాంతంపై కనీస అవగాహన ఉందా అని ప్రశ్నించారు. డబ్బులు వెదజల్లితే గెలుస్తామని గాంభీర్యాన్ని ప్రదర్శించే అలాంటి వారిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఎన్నికల్లో ఓడిపోతే కాంగ్రెస్ అభ్యర్థి అమెరికాకు తిరిగి వెళ్తారన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనను, తెలంగాణ రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించి సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు.

**మళ్లీ దయాకర్‌రావునే గెలిపిద్దాం...**

15 ఏళ్లుగా మీకు దయాకర్‌రావు తెలుసు, ఆయన చేసిన మంచి పనులు తెలుసు ఒక్కసారి వీటిని గుర్తు చేసుకుని కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించడంతో పాటు మరో సారి కేసీఆర్‌ను సీఎం చేయాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు ప్రజలను కోరారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

**రేవంత్ దగా కోరు...**

**త్వరలోనే వెలుగులోకి ఝాన్సీరెడ్డి చరిత్ర**

టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దగాకోరు మాటలతో తనను మోసం చేశాడని, అలాంటి వ్యక్తి టీ-పీసీసీకి ప్రెసిడెంట్‌గా ఉండి టికెట్లను అమ్ముకున్నాడని ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో తనను పని చేసుకోమని చెప్పి, ఝాన్సీరెడ్డికి టికెట్లు అమ్ముకున్నాడని విమర్శించారు. త్వరలోనే రేవంత్‌రెడ్డి నిజస్వరూపాన్ని, ఝాన్సీరెడ్డి తానా ఆటలు నానా ఆటలు ప్రజలకు వెల్లడిస్తానని చెప్పారు. డబ్బులతో ఎమ్మెల్యే సీట్ తెచ్చుకున్న ఝాన్సీ కుటుంబీకులు సేవ ముసుగులో ఈ ప్రాంత ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. అభివృద్ధి కాముకుడైన దయాకర్‌రావును మళ్లీ గెలిపించాలని తిరుపతిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**బీఆర్ఎస్‌లో పలువురు చేరిక...**

రాయపర్తి మండలం ఏకే తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువాలు కప్పి మంత్రి దయాకర్‌రావు ఆహ్వానించారు. ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోత్ వసుందర్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఖానాపురంలో కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరారు. కొడకండ్ల మండలం నీలిబండ తండా, చెరువు ముందు తండాలకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

**గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఉషాదయాకర్‌రావు**


కొడకండ్ల, నవంబర్ 11 : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌లో బీఆర్ఎస్‌కు మద్దతుగా గౌడ సంఘం సభ్యులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉషాదయాకర్ రావు హాజరై మాట్లాడారు. కేసీఆర్ సర్కారులో తెలంగాణ రాష్ట్రం, ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం, కొడకండ్ల మండలం సమగ్రంగా అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, టీఎస్ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఏఎంసీ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, మసురం వెంకటనారాయణ పాల్గొన్నారు.


కొండూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఉషాదయాకర్‌రావు

## గ్రామాల్లో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

**పాల్గొన్న ఉషాదయాకర్‌రావు**

రాయపర్తి, నవంబర్ 11 : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రచారానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండలంలోని రాయపర్తి, కొండూరు, తిర్మలాయపల్లి, గన్నారం, పెర్కవేడు, కొత్తూరు, మైలారం, కాట్రపల్లి, కొండాపురం, గట్టికల్, ఏకేతండా, సూర్యతండా, బంధన్‌పల్లి తదితర గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఉషాదయాకర్‌రావు పాల్గొన్నారు. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల నాయకులు గుడిపూడి గోపాల్‌రావు, పూస మధు, కౌడగాని నాగేశ్వర్‌రావు, కర్ర సరితారవీందర్‌రెడ్డి, చిర్ర ఉపేంద్ర, జక్కుల వెంకట్‌రెడ్డి, గారె నర్సయ్య, అయిత రాంచందర్ పాల్గొన్నారు.


రాయపర్తి ఎస్సై విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

## అసత్య ప్రచారాలపై పోలీసులకు ఫిర్యాదు

రాయపర్తి, నవంబర్ 11 : ఈ నెల 30న జరుగనున్న రాష్ట్ర శాసన సభ ఎన్నికల విషయంలో అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరారు. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉబ్బని సింహాద్రి సారథ్యంలో మండల యువజన నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సింహాద్రి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల బరిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తప్పుకుని ఆయన సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావును నిలుపుతున్నట్లు మండలంలోని కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అష్రఫ్‌పాష, చందు, సతీశ్‌యాదవ్, మచ్చ శ్రావణ్‌కుమార్, ఉబ్బని మధు, దేదావత్ ఉపేందర్‌నాయక్, గూబ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## 'ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి'

దేవరుప్పుల, నవంబర్ 11 : ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఆయుధం ఓటు హక్కు అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో వారు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఓటు వినియోగంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని వారి కళా ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్యపరచారు. కార్యక్రమంలో కళాకారులు బానోత్ గణేశ్, గట్టగళ్ల సంజీవ, పిన్నింటి రత్నం, జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్, కేమిడి కనకరాజు, కారుపోతుల సోమయ్య, బజ్జూరు జయశంకర్, రంజాన్‌బీ ఉన్నారు.

## 'పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా'

కొడకండ్ల, నవంబర్ 11 : టీఎస్ఆర్ఎస్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని పాఠశాల చైర్మన్ భూక్యా మంగ్యా తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని టీఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. అనంతరం పాఠశాలలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

పాలకుర్తి, నవంబర్ 11 : మండల కేంద్రానికి చెందిన వీరమనేని చందర్‌రావు, శ్రీనివాస్‌రావుల తల్లి సుగుణమ్మ శనివారం మృతి చెందింది. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు సుగుణమ్మ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆమె వెంట సర్పంచ్ వీరమనేని యాకాంతారావు ఉన్నారు.

# బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

పెద్దవంగర, నవంబర్ 11 : బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ ఆంధ్రోళ్ల పెత్తనమేనని.. కాంగ్రెస్ అంటున్నట్లు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఎట్ల సరిపోతదో చెప్పాలని పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, రైతు బందు సమితి మండల సభ్యుడు కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో రామచంద్రయ్యశర్మ, బొమ్మకల్లులో కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఓటు వేసే ముందు సమైక్య పాలనలో జరిగిన అన్యాయాలను, పడిన కష్టాలను మరోసారి గుర్తు చేసుకోవాలన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు సారథ్యంలో అభివృద్ధి సాధించిన పచ్చని తెలంగాణ ప్రజల్లో చిచ్చు పెట్టేందుకు తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమవుతున్నారని తెలిపారు. ప్రజల మధ్య ఉండి అభివృద్ధి చేసే దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకుడు గోపాల్‌రావు, ఎంపీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సంజయ్, యాదవ సంఘం మండల నాయకులు శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు సుధీర్‌కుమార్, లింగమూర్తి, రాము, రవి, భిక్షపతి, నారాయణ, యాకయ్య, ఐలయ్య, మహిళలు పాల్గొన్నారు.

**దేవరుప్పులలో..**

దేవరుప్పుల : మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నా యకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కడవెండి, నీర్మా ల, కోలుకొండ, దేవరుప్పుల గ్రామాల్లో నాయకులు, కా ర్యకర్తలు ఇంటింటా తిరిగి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వివరించి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మండ ల స్థాయి నాయకులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కడవెండిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు